# వందేండ్లు వంద పాటలు



| | |
|---|---|
| 61. బదన్ పే సితారే | ప్రిన్స్ |
| 62. బార్ బార్ దేఖో | చైనా టౌన్ |
| 63. లాల్ ఛడీ మైదాన్ | జాన్వర్ |
| 64. ఆస్మాన్ సే | యాన్ ఈవినింగ్ ఇన్ పారిస్ |
| 65. తుమ్ సే అచ్ఛా | జాన్వర్ |
| 66. కరూ మై క్యా సూఖూ | జంగ్లీ |
| 67. తేరే ఆంఖోఁకే | చిరాగ్ |
| 68. హమ్‌దమ్ మేరే | మేరే సనమ్ |
| 69. ఎక్ పర్‌దేశీ మేరీ | ఫాగున్ |
| 70. వాదా కర్‌లే | హాత్ కీ సఫాయీ |
| 71. మాంగ్ కే సాత్ | నయా దౌర్ |
| 72. రుత్ హై మిలన్ | మేలా |
| 73. యేఁ మౌసమ్ | ధర్తీ |
| 74. తేరీ రబ్ నే | సుహాగ్ |
| 75. లాఖోఁ హై | కిస్మత్ |
| 76. ఆజ్ మౌసమ్ | లోఫర్ |
| 77. దీవానా ముఝ్‌సా | తీస్రీ మంజిల్ |
| 78. బేఖుదీ మే సనమ్ | హసీనా మాన్ జాయేగీ |
| 79. యే జో చిల్‌మన్ హే | మెహబూబ్ కీ మెహంది |
| 80. గోరియా కహాఁ | కార్వాన్ |
| 81. ముఝే తేరే | ఆప్ ఆయే బహార్ ఆయీ |
| 82. ఖిలోనా జాన్ కర్ | ఖిలోనా |
| 83. దిల్ ఉసే దో | అందాజ్ |
| 84. ఛడీ రే ఛడీ | మౌసమ్ |
| 85. ఏక్ ఘర్ | తేరే ఘర్ కే సామ్నే |
| 86. నర్గిస్ ఏ మస్తానా | ఆర్జూ |
| 87. ఏక్ డాల్ పర్ | చోర్ మచాయే షోర్ |
| 88. యైసా మౌఖా | యాన్ ఈవినింగ్ ఇన్ పర |
| 89. నానా కర్తే | జబ్ జబ్ ఫూల్ ఖిలే |
| 90. తేరీ ప్యారీ ప్యారీ | ససురాల్ |
| 91. సర్ పర్ టోపి | తుమ్‌సా నహీ దేఖా |
| 92. ఆజా తుఝ్‌కో | నీల్‌కమల్ |
| 93. పర్‌దేశియోఁ | జబ్ జబ్ ఫూల్ ఖిలే |
| 94. లిఖే జో ఖత్ తుఝే | కన్యాదాన్ |
| 95. పత్తర్ కే సనమ్ | పత్తర్ కే సనమ్ |
| 96. మై కాలే హైతో | గుమ్‌నామ్ |
| 97. బాబుల్ కీ | నీల్‌కమల్ |
| 98. మేరే మిత్‌వా | గీత్ |
| 99. యూతో హమ్‌నే | తుమ్‌సా నహీ దేఖా |
| 100. తేరీ దునియా | జబక్ |











భాజ్య భారతంలోని పంజాబ్ రాష్ట్రంలో ఉన్న కోట్లా సుల్తాన్‌సింగ్ గ్రామంలో పుట్టాడు రఫీ. హాజీ అలీ, అల్లారఖీ బాయి దంపతుల ఆరుగురు సంతానంలో ఐదోవాడు. అప్పుడు రఫీకి ఎనిమిదేండ్లు ఉంటాయి. ఇంటి బయట అరుగు మీద కూర్చున్నవాడు ఎవరో పిలిచినట్టు దిగ్గున దిగాడు. ఏదో మంత్రమేసినట్టు ఓ ఫకీరు వెంట కదిలాడు. ఆ బిచ్చగాడి పాట బాలరఫీని అంతలా ఆకట్టుకుంది. అతని వెంటే తిరిగాడు. ఆ ఫకీరు ఏ ఇంటి ముందు ఆగితే అతనూ అక్కడే నిలబడిపోయాడు. అతను కదలగానే.. ఇతనిలోనూ కదలిక. అతని గొంతులోంచి జాలువారుతున్న గీతాల్లో తన్మయత్వంతో ఓలలాడాడు. ఫకీరు ఊరు దాటే దాకా అతని వెంటే ఉన్నాడు. మళ్లీ ఇంటికి వచ్చేశాడు. మర్నాడూ ఇదే తంతు! ఆ తర్వాతి రోజూ అదే తీరు!! ఎక్కడికి వెళ్తున్నాడో అర్థం కాలేదు తండ్రికి. ఎందుకు వెళ్తున్నాడో అప్పటికైతే తెలియదు. ఓ రోజు ఫకీరు ఊరు దాటగానే.. తన తండ్రి దుకాణానికి చేరాడు. అప్పటి దాకా ఫకీరు పాడిన పాటలను ఒక్కొక్కటిగా శ్రావ్యంగా ఆలపించడం మొదలుపెట్టాడు. అచ్చంగా అతనిలాగే పాడటం మొదలుపెట్టాడు. వయసు పైబడిన ఫకీరు పలికిన ప్రతి గమకాన్నీ.. ఈ కుర్రవాడూ చిలికాడు. పులకించిపోయాడు తండ్రి. చుట్టూ చేరినవారంతా ఆశ్చర్యపోయారు. ఆ మర్నాటి నుంచి అంగట్లోని వారంతా రఫీ రాక కోసం ఎదురుచూసేవాళ్లు. ఇవాళ ఏం పాడతాడో అని చెవులు రిక్కించేవాళ్లు. పదేండ్లు కూడా రాకుండానే తన మనోహర గాత్రంతో ఆబాలగోపాలన్నీ వశపరుచుకున్నాడు మొహమ్మద్ రఫీ.

రఫీకి పదకొండేండ్లు ఉన్నప్పుడు అతని తండ్రి కోట్లా

## కార్లంటే మోజు.. రంగులంటే పిచ్చి..

రఫీకి కార్లంటే వల్లమాలిన అభిమానం. మార్కెట్‌లోకి కొత్తకారు రాగానే కొనుగోలు చేసేవాడు. కార్లంటే ఎంత మోజో.. రంగులన్నా అంతే పిచ్చి. ఆ కార్లకు రకరకాల రంగులు వేయించేవాడు. ముదురు ఆకుపచ్చ, పసుపు, ఇండిగో రంగు ఇలా ఆఫ్‌బీట్ రంగులు వేయించి మురిపెంగా విహరించేవాడు. ఓసారి అమెరికా నుంచి ఓ పెద్ద కారు దిగుమతి చేయించుకున్నాడట రఫీ. దానికి ఎడమవైపు స్టీరింగ్ ఉండటంతో కుదురుగా నడపలేకపోయాడు. డ్రైవర్ చేతికిస్తే అతనిదీ అదే పరిస్థితి. అతగాడు కారు తీసినప్పుడల్లా చిన్నాచితకా ప్రమాదాలు చోటుచేసుకునేవి. అతనికి లెఫ్ట్ స్టీరింగ్ కారు డ్రైవింగ్‌లో శిక్షణ కూడా ఇప్పించినా లాభం లేకపోయింది. ట్రైనింగ్ తర్వాత కూడా ఆ డ్రైవర్ కారును స్థిమితంగా నడపలేకపోయాడట.

